**11–02–2020**

**అమరావతి**

## స్పందన కార్యక్రమంపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో

## ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

**వివిధ పథకాలు మాకు అందలేదని చాలామంది వినతులు ఇచ్చారు: సీఎం**

**వివిధ కారణాలు వల్ల వారికి పథకాలు అందలేదు: సీఎం**

**సమయం ముగిసిపోవడం వల్లో, సాంకేతిక కారణాల వల్లో వారికి అంది ఉండకపోవచ్చు: సీఎం**

**వారి పట్ల మరింత మానవతా దృక్పథంతో ఉండాల్సిన అవసరం ఉంది: సీఎం**

**రైతు భరోసా కింద ఇంకా పెండింగులో ఉన్న 21,750 రైతుల కేసులను వెంటనే పరిష్కరించి డబ్బు అందించాలని సీఎం ఆదేశం**

**అలాగే అమ్మ ఒడి కింద 42,33,098 మందికి పేమెంట్ చేశాం: సీఎం**

**ఇంకా 11,445 కేసులు పెండింగులో ఉన్నాయని చెప్తున్నారు: సీఎం**

**వారిపట్ల మానవతా దృక్పథం చూపి క్లియర్ చేయండి: సీఎం**

**కలెక్టర్లు సానుకూల దృక్పథంతో ఉండాలి: సీఎం**

**మిగతా పథకాల్లో కూడా ఉన్న పెండింగు కేసులను పరిష్కరించండి: సీఎం**

**అర్హత ఉన్నా... సరే.. నాకు పథకం రాలేదు అన్న మాట ఎక్కడా వినిపించకూడదు: సీఎం**

**పెన్షన్లు:**

కొత్తగా మనం 6,14,244 పెన్షన్లు ఇచ్చాం: సీఎం

అయినా సరే.. అర్హత ఉన్నా.. పథకం అందలేదన్న మాటలు వినిపిస్తున్నాయి: సీఎం

అర్హత ఉన్నా పెన్షన్ రాలేదన్న మాట ఎక్కడా వినిపించకూడదు: సీఎం

వెరిఫికేషన్ చేసి అర్హత ఉందని తేలితే... రెండు నెలలకు కలిపి ఒకేసారి పెన్షన్ ఇస్తాం: సీఎం

అలాగే అర్హత ఉండీ దరఖాస్తు చేసుకుంటే.. 5రోజుల్లో పెన్షన్‌కార్డు ఇస్తాం: సీఎం

గ్రామ సచివాలయాల్లో దీనికి సంబంధించిన వివరాలు మనం అతికించాం: సీఎం

ఈనెల ఫిబ్రవరి 17 నాటికి కలెక్టర్లు రీ వెరిఫికేషన్ చేయాలి: సీఎం

18 తేదీకల్లా అప్‌లోడ్ చేయాలి, 19, 20 తేదీల్లో సోషల్ ఆడిట్ నిర్వహించాలి: సీఎం

తుది జాబితా 20న ప్రకటించాలి: సీఎం

మార్చి ఒకటో తేదీన కార్డుతోపాటు, పెన్షన్ ఇవ్వాలి: సీఎం

అర్హులకు ఇవ్వలేదన్న మాట రాకూడదు: సీఎం

రాజకీయాలు, పార్టీలు చూడకూడదు. ఎలాంటి వివక్షా చూపకూడదు: సీఎం

బియ్యం కార్డుల విషయంలోనూ రీ వెరిఫికేషన్ పూర్తిచేయాలి: సీఎం

అర్హులు ఎవ్వరికీ బియ్యం కార్డు రాలేదనే మాట వినిపించకూడదు: సీఎం

ఫిబ్రవరి 18 కల్లా రీ వెరిఫికేషన్ పూర్తి కావాలి: సీఎం

ఫిబ్రవరి 15 నుంచి బియ్యంకార్డుల పంపిణీ: సీఎం

ఎవరికైనా రాకపోతే ఆందోళన చెందవద్దని చెప్పండి: సీఎం

దరఖాస్తు చేసుకున్న 5 రోజుల్లోగా కార్డు వస్తుంది: సీఎం

అలాగే ఆరోగ్యశ్రీ కార్డులు కూడా ఫిబ్రవరి 15 నుంచి పంపిణీచేస్తారు :సీఎం

మార్చి 31 నాటికి అన్ని జిల్లాల్లో ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ

కర్నూలు, వైయస్సార్ కడప, విశాఖపట్నం, శ్రీకాకుళంలో ఫిబ్రవరి 15 నుంచి

అనంతపురం, ఉభయగోదావరి, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో మార్చి 7 నుంచి

కృష్ణా, గుంటూరు, ప్రకాశం, విజయనగరం జిల్లాల్లో మార్చి 25 నుంచి ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ

1.41 కోట్ల మందికి క్యూఆర్ కోడ్‌తో ఆరోగ్యశ్రీ కార్డులు ఇవ్వాలి కాబట్టి కొంత సమయం పడుతుంది

రూ. 5లక్షల లోపు ఆదాయం ఉన్నవారికి కూడా ఆరోగ్యశ్రీ కార్డులు ఇస్తున్నాం

**ఇళ్లపట్టాలు:**

ఇళ్లపట్టాలకు సంబంధించి కూడా కొన్ని అంశాలు నా దృష్టికి వచ్చాయి: సీఎం

స్పందన ద్వారా 2 లక్షల చిల్లర వినతులు వస్తే 1 లక్షా 3 వేల వినతులకు శాంక్షన్ ఇచ్చాం: సీఎం

కరెంటు బిల్లులు ఎక్కువగా రావడం వల్ల దాదాపు 40వేల వినతులను పెండింగులో ఉన్నట్టు చూస్తున్నాం:

పూరిగుడిసెలో ఉన్నవాళ్లకూ కరెంటు బిల్లు ఎక్కువగా వచ్చిందని ఆపేయడం కరెక్టు కాదు: సీఎం

గ్రామ వాలంటీర్ ద్వారా లబ్ధిదారులను గుర్తించి.. ఇళ్లపట్టా పొందడానికి అర్హుడు అని అనిపిస్తే.. వెంటనే ఇళ్లపట్టా ఇవ్వండి: సీఎం

నేను గ్రామాల్లో తిరిగే సరికి... ఇంటి పట్టా మాకు లేదన్న మాట ఎక్కడా వినిపించకూడదు: సీఎం

ఇళ్లపట్టాల విషయంలో కలెక్టర్లు చురుగ్గా పనిచేయాల్సి ఉంది:

లక్షలమంది మనపై ఆశలు పెట్టుకున్నారు : సీఎం

అనుకున్న లక్ష్యాన్ని మనం చేరుకోవాలి: సీఎం

వచ్చే 2 వారాలు అధికారులు ఇళ్లపట్టాలపై దృష్టిపెట్టాలి: సీఎం

ప్లాటింగ్, మార్కింగ్ పనులు త్వరితగతిన పూర్తికావాలి: సీఎం

ఇళ్లపట్టాలకు అవసరమైన భూమిని మార్చి 1 కల్లా సిద్ధంచేయాలి:

కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి: సీఎం

25 లక్షలమంది పట్టాలు ఇవ్వాలన్న మంచి కార్యక్రమం దిశగా మనం అడుగులు వేస్తుంటే... దీన్ని అడ్డుకోవాలని చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు: సీఎం

కేసులు పెట్టి.. అడ్డుకోమని టెలికాన్ఫరెన్స్‌ల్లో తన నాయకులకు చెప్తున్నాడు: సీఎం

భూములు కొనుగోలు విషయంలో చురుగ్గా ముందుకు సాగాలి: సీఎం

అనుకున్నచోట భూములు దొరకని పక్షంలో ప్లాన్–బి కూడా కలెక్టర్లు సిద్ధంచేసుకోవాలి:

ఇంటి స్థలం లేని నిరుపేద రాష్ట్రంలో ఉండకూడదు : సీఎం

కావాల్సిన నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను: సీఎం

మన ముద్ర ఉండేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలి: సీఎం

ఉగాది రోజు ఆ కుటుంబాల్లో కచ్చితంగా పండుగ వాతావరణం ఉండాలి: సీఎం

వచ్చే ఏడాది నుంచి ఏడాదికి 6 లక్షల ఇళ్లు చొప్పున నిర్మించుకుంటూపోతాం

**కంటివెలుగు – మూడో విడత:**

**పిల్లలకు చేయాల్సిన సర్జరీలను వేసవి సెలవులు నాటికి వాయిదా వేశాం: అధికారులు**

**25 రోజుల విశ్రాంతి అవసరం ఉన్న దృష్ట్యా తల్లిదండ్రుల కోరిక మేరకు కంటి శస్త్రచికిత్సలు వాయిదా వేశాం: అధికారులు**

**కళ్లజోళ్లు కూడా అవసరమైన విద్యార్ధులకు పంపిణీచేస్తున్నాం: అధికారులు**

**మూడోవిడత కంటి వెలుగు కింద 56 లక్షలమంది అవ్వాతాతలకు స్క్రీనింగ్ : అధికారులు**

**అవ్వాతాలకు పెన్షన్ల పంపిణీతోపాటు వాలంటీర్లచే కళ్లజోళ్లు పంపిణీ: అధికారులు**

**మార్చి నుంచి అవసరమైన వారికి కంటి శస్త్రచికిత్సలు : అధికారులు**

**గ్రామ సచివాలయాల్లోనే స్క్రీనింగ్ : అధికారులు**

**ప్రతి మండలానికి 2 నుంచి 3 టీంలు: అధికారులు**

**దీనికోసం రూట్‌మ్యాప్‌లు సిద్ధంచేస్తున్నాం: అధికారులు**

**కలెక్టర్లంతా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: సీఎం**

**నియోజకవర్గాల వారీగా బృందాలను ఏర్పాటు చేయాలి: సీఎం**

**కంటివెలుగు మూడోవిడత "అవ్వా–తాత" కార్యక్రమం 18న కర్నూలులో ప్రారంభం : సీఎం**

**ఈ కార్యక్రమంలో నేను పాల్గొంటాను: సీఎం**

**ఆస్పత్రుల్లో  నాడు– నేడు పనులకూ అదే రోజు శంకుస్థాపన: సీఎం**

**4906 సబ్ సెంటర్లను నిర్మిస్తున్నాం: సీఎం**

**4472 సబ్ సెంటర్లకు స్థలాలు గుర్తించారు: సీఎం**

**మిగిలిన వాటికి వెంటనే స్థలాలను గుర్తించాలి: సీఎం**

**జగనన్న వసతి దీవెన ఫిబ్రవరి 24న ప్రారంభం**

**విజయనగరంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం: సీఎం**

**ఉన్నత చదువులు చదువుతున్నవారికి అండగా వసతి దీవెన కార్యక్రమం: సీఎం**

**సంవత్సరానికి రూ.20వేల రూపాయలు రెండు దఫాల్లో ఇస్తాం: సీఎం**

**11,87,904  మందికి లబ్ధి:  సీఎం**

**53720  ఐటీఐ చదువుతున్న వారికి మొదటి దఫా రూ.5వేలు, ఏడాదికి రూ.10వేలు**

**86,896 పాలిటెక్నిక్ చదువుతున్న వారికి మొదటి దఫా రూ. 7,500వేలు, ఏడాదికి రూ.15వేలు**

**10,47,288  డిగ్రీ ఆపై చదువులు చదువుతున్న వారికి మొదటి దఫా రూ.10వేల రూపాయలు, ఏడాదికి రూ.20వేలు**

**రూ.1139 కోట్లరూపాయలు ఖర్చు**

**విద్యార్థుల తల్లుల అకౌంట్లోకి డబ్బు జమ**

**షాపులు పెట్టి నడుపుకుంటున్న రజకులు, నాయీబ్రాహ్మణులు, టైలర్లుకు వచ్చే మార్చిలో ఏడాదికి రూ.10వేలు ప్రారంభం: సీఎం**

**కాపు నేస్తంలో భాగంగా మహిళలను ఆదుకునే కార్యక్రమం కూడా మార్చిలో ప్రారంభం: సీఎం**

**మార్గదర్శకాలు తయారుచేసి వాలంటీర్ల సహాయంతో లబ్ధిదారులను ఎంపిక చేయాలి: సీఎం**

చిరునామాల మ్యాపింగ్ అనేది గ్రామ, వార్డు సచివాలయాల్లో ముఖ్యమైన కార్యక్రమం: సీఎం

గ్రామ వాలంటీర్ల చేతిలో మొబైల్ ఫోన్లు ఉన్నాయి: సంవత్సరానికి రూ.20వేల రూపాయలు రెండు దఫాల్లో ఇస్తాం: సీఎం

అడ్రస్ మ్యాపింగ్ సరిగ్గా చేయని కారణంగా.. పెన్షన్లు ఇవ్వడానికి కొన్నిచోట్ల సమయం పడుతుంది: సీఎం

సంవత్సరానికి రూ.20వేల రూపాయలు రెండు దఫాల్లో ఇస్తాం: సీఎం

మ్యాపింగ్ జరిగితే.. వేగవంతంగా పెన్షన్లు ఇవ్వగలుగుతాం: సంవత్సరానికి రూ.20వేల రూపాయలు రెండు దఫాల్లో ఇస్తాం: సీఎం

వచ్చే నెల పెన్షన్లు మొదటి 2 రోజుల్లోనే పూర్తికావాలి: సంవత్సరానికి రూ.20వేల రూపాయలు రెండు దఫాల్లో ఇస్తాం: సీఎం

గ్రామ, వార్డు సచివాలయాలను కలెక్టర్లు ఓన్ చేసుకోవాలి: సీఎం

ఎక్కడా గ్యాప్ లేకుండా చూసుకోవాలి: సీఎం

వాలంటీర్లు అందుబాటులో ఉన్నారా? లేదా? అన్నకనీస సమాచారం మనవద్ద ఉండాలి: సీఎం

లేకపోతే ఆ యాభై కుటుంబాలకు సంబంధించిన సేవలు పెండింగులో ఉంటాయి: సీఎం

ఇక వార్డు, గ్రామ సచివాలయాల్లోని ఉద్యోగులు కూడా సమయానికి వస్తున్నారా? లేదా? చూసుకోవాలి: సీఎం

గ్రామ, వార్డు సచివాలయాల్లో మనం అందిస్తామన్న 541 సేవలు అనుకున్న సమయానికి అందుతున్నాయా? లేదా? చూసుకోవాలి: సీఎం

ఈ పరిశీలనలవల్ల లోపాలు ఎక్కడున్నాయో తెలుస్తాయి, వాటిని సరిదిద్దుకునే అవకాశం ఉంటుంది: సీఎం

అందుకే కలెక్టర్లు గ్రామ, వార్డు సచివాలయాలపై ప్రత్యేక దృష్టిపెట్టాలి: సీఎం

ప్రస్తుతం ఉన్నలోపాలను వచ్చే స్పందన నాటికి సరిదిద్దాలి: సీఎం

గ్రామ సచివాలయాలనుంచే వినతులు, దరఖాస్తులు నిర్దేశిత సమయంలోగా పరిష్కరించాలి: సీఎం

**రైతు భరోసా కేంద్రాలు:**

ఈ ఏడాది ఖరీఫ్ కల్లా రైతుభరోసా కేంద్రాలు ప్రారంభం: సీఎం

ప్రతి 2వేల జనాభాకు సంబంధించి పూర్తి వ్యవసాయ అవసరాలను ఈ రైతు భరోసా కేంద్రాలు తీరుస్తాయి: సీఎం

ఇ– క్రాపింగ్ తప్పనిసరిగా అమలు చేయాలి: సీఎం

గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పూర్తిగా మారుస్తాయి: సీఎం

రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలకు అవసరమైన స్థలాలను గుర్తించాలి:

ఎక్కడైనా రైతు ఆత్మహత్యచేసుకుంటే... కలెక్టర్ కచ్చితంగా వెళ్లాలని చెప్పాం: సీఎం

పరిహారం అందని రైతు కుటుంబాలకు వెంటనే చెల్లింపులు చేయాలి:సీఎం

ఎలాంటి ఆలస్యం లేకండా ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలకు చెల్లింపులు చేయాలి: సీఎం

2014 నుంచి 2019లో మనం అధికారంలోకి వచ్చేంతవ వరకూ ఆత్మహత్య చేసుకున్న రైతుకుటుంబాల్లో పరిహారం అందని 422 మంది కుటుంబాలకు వెంటనే ఈనెల 24న పరిహారం అందించాలి: సీఎం

స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయా కుటుంబాల దగ్గరికి వెళ్లి వారికి పరిహారం ఇవ్వాలి: సీఎం

మనం ఇచ్చే చిన్న అమౌంట్ బాధితులకు పెద్ద సాయం అవుతుంది : సీఎం

స్కూళ్లలో మనం చేపడుతున్న నాడు–నేడు కార్యక్రమం పనులు సక్రమంగా జరుగుతున్నాయా? లేదా? చూడండి: సీఎం

నాడు–నేడుకు అసరమైన డబ్బును కేటాయించాం: సీఎం

మధ్యాహ్న భోజనంలో నాణ్యత, స్కూళ్లలో బాత్‌రూంల నిర్వహణకోసం ప్రత్యేకంగా ఒక ఐఏఎస్ అధికారిని పెట్టాం: సీఎం

అధికారులు కూడా గ్రామాల్లో విజిట్ చేసి పర్యవేక్షణ చేయాలి: సీఎం

తల్లిదండ్రుల కమిటీల్లోని ముగ్గురు సభ్యుల ప్రతిరోజూ స్కూల్లో పరిస్థితులను పరిశీలించాలి: సీఎం

పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలి: సీఎం

ఆకస్మిక తనిఖీలు చేయించాలి: సీఎం

దీనిపై కలెక్టర్లు ఫోకస్ పెట్టాలి: సీఎం

మధ్యాహ్న భోజనంలో నాణ్యత పర్యవేక్షణకూ యాప్‌ను తీసుకొస్తున్నామన్న అధికారులు

కొత్త మెనూతో అమలవుతున్న మిడ్ డే మీల్స్ కార్యక్రమాన్ని ప్రశంసించిన సీఎం

కార్యక్రమం అమల్లో కలెక్టర్లదే కీలక పాత్ర అన్న సీఎం

- - -- - -- - -- - -- - -- - -- - -..